

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి

ఆదివారం 6 ఏప్రిల్ 2025 7 పేజీలు



# సమస్యల వలయంలో నిజాంసాగర్ బస్టాండ్





- శిథిలావస్థకు చేరి పనిచేయని మరుగుదొడ్లు
- త్రాగునీటి వసతి లేక ప్రయాణికుల ఇక్కట్లు
- కలర్ వేయక నల్లగా మారిన బస్టాండ్ గోడలు

సూర్య, నిజాంసాగర్

మండల కేంద్రంలోని నిజాంసాగర్ బస్టాండు సమస్యల వలయంలో చిక్కుకొని కొట్టు మిట్టాడుతోంది. బస్టాండుకు రంగులు వేయకపోవడంతో గోడలన్నీ నల్లగా మారిపోయాయి. బస్టాండ్ ముందరి భాగం వెనుక భాగంలో రాసి ఉన్న పేర్లు సైతం కనబడకుండా పోయాయి. బస్టాండ్ పక్కన ఉన్న మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకొని పనిచేయ కుండా పాడుపడ్డాయి. మరుగుదొడ్లు పనిచేయకపోవడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరుగుదొడ్ల వెనుక భాగంలో ఉన్న సెప్టిక్ ట్యాంకు పై కప్పు పగిలిపోయి శిథిలావస్థకు చేరుకుంది . బస్టాండ్‌లో త్రాగునీటి సౌకర్యం లేక ప్రయాణికులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. 2లో..





## మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్

సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి

బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ఆశీష్ సాంగ్వాన్ అన్నారు..బాబు జగ్జీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణలో వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 05 1908 లో బీహార్ రాష్ట్రంలోని భోకాపూర్ జిల్లా చంద్వా గ్రామంలో శోభరం వాసంతి పుణ్య దంపతులకు ఆయన జన్మించారని తెలిపారు. ఆయన జీవితం రాజకీయంగా వృద్ధి చెందిందని క్విట్ ఇండియా పోరాటం గ్రీన్ రెవల్యూషన్ వంటి పోరాటాల్లో పాల్గొన్నారు. అని తెలిపారు. 1952 నుండి 56 వరకు సమాచారం మంత్రిత్వ శాఖ 1956 నుండి 62 వరకు రైల్వే మంత్రిత్వ శాఖ 1962 నుండి 63 వరకు రవాణా కమ్యూనికేషన్ శాఖలు నిర్వహించాలని తెలిపారు 1967 నుండి 70 కాలంలో గ్రీన్ రెవల్యూషన్ లో భాగంగా హరిత విప్లవానికి నాంది పలికారని తెలిపారు. 40 సంవత్సరాలు (మిగతా 2లో)




## రాములోరి కళ్యాణం చూతము రారండి

- శ్రీ సీతారాముల పెండ్లి వేడుకలకు గ్రామాల్లో సందడి

సూర్య వేల్పూర్

స్వస్తి శ్రీ విశ్వాస నామ సంవత్సరం ఆరవ తేదీన అనగా నేడు గ్రామాల్లో ఉన్న రామాలయాల్లో నీ మీ వంశోద్ధారకులు, మిథిల నగారాధిపతి, శ్రీశ్రీ శ్రీ జనక మహారాజు, గారి పుత్రిక అయోనిజ శ్రీ మహాలక్ష్మి స్వరూపిణి అయిన సీతాదేవి,రఘువంశోద్ధారకులు, అయోధ్య నగరాధిపతి శ్రీశ్రీశ్రీ దశరథ మహారాజు గారి పుత్రుడు, సాక్షాత్తు శ్రీమన్నారాయణ స్వరూ పుడు, అయినా శ్రీరామచంద్ర స్వామి వారి కల్యాణోత్సవాలకు ఆలయాల్లో పెళ్లి సందడి నెలకొంది. ఈ పెండ్లికి ముందుగా సీతారాముల దేవాలయాలు ఉన్న గ్రామాల్లో అనగా పడగల్, కోమన్ పల్లి, వేల్పూర్, దేవాలయాల్లో ఉన్న ఉత్సవ (మిగతా 2లో)






## ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

- ట్రాక్టర్లకు అనుమతిని ఇప్పిస్తా
- మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

సూర్య రెంజల్

రైతులు ఆధార్యపడకుండా ఉండాలని, ప్రతి వడ్ల గింజలను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేస్తుందని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని నీలా సొసైటీ, ఐకెపిల ద్వారా ఏర్పాటు చేసినటు వంటి కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రైతులకు అందుబాటులో ఉన్న రైస్ మిల్లకు ధాన్యాన్ని తరలించుకునేందుకు అధికారులతో మాట్లాడి ట్రాక్టర్లకు అనుమతులను ఇప్పిస్తానని ఎమ్మెల్యే తెలిపారు.రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించు కోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా (మిగతా 2లో)

# సమస్యల వలయంలో నిజాంసాగర్ బస్టాండ్

**సూర్య, నిజాంసాగర్**

నిజాంసాగర్ బస్టాండ్ కు తెలంగాణనుండే కాకుండా కర్ణాటక రాష్ట్రం నుండి సైతం బస్సుల రాకపోకలు కొనసాగుతాయి. ఈ బస్టాండ్ కు ప్రతిరోజు సుమారు 150 నుండి 200 బస్సులు రాకపోకలు కొనసాగిస్తాయి. ఈ బస్టాండ్ కు హైదరాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, బీదర్, నిజామాబాద్, కామారెడ్డి, బాన్సువాడ బోధన్ పిట్లం, బిచ్కుంద, మెదక్ లతోపాటు ఇతర ప్రాంతాలకు వెళ్లే బస్సులు వస్తూ పోతూ ఉంటాయి. ప్రతిరోజు వందల సంఖ్యలో ప్రయాణికులు ప్రయాణాలు కొనసాగిస్తారు. మరుగుదొడ్లు శిథిలావస్థకు చేరుకొని మరుగుదొడ్ల వసతి లేకపోవడంతో మహిళా ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ ప్రాంగణంలో పాడుబడి శిథిలావస్థకు చేరుకుని ఉన్న మరుగుదొడ్లను బాగు చేయించాలని లేదా కొత్తగా మరుగుదొడ్లను నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. బస్టాండ్ లో త్రాగునీటి వసతి లేకపోవడంతో ప్రయాణికులు బస్టాండ్ చుట్టుపక్కల షాప్ లలో నుండి హోటల్లలో నుండి నీటి బాటిల్ కొని తమ దాహం తీర్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి బస్టాండ్ లో ప్రయాణికులకు త్రాగునీటి వసతిని ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. ప్రయాణికులకు బస్సుల రాకపోకల వివరాలు తెలిపేందుకు గతంలో బస్టాండ్ లో కంట్రోలర్ విధులు నిర్వహించేవారు. ప్రస్తుతం కంట్రోలర్ లేకపోవడంతో కంట్రోలర్ గదిలో కుర్చీ విరిగి మూలన పడి ఉంది. గది పాడుబడి దుమ్ముతో నిండిపోయింది. చదువురాని ప్రయాణికులకు బస్సుల పేర్లు తెలియక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. బస్టాండు గోడలకు రంగు వేయకపోవడంతో గోడలు నల్లగా మారిపోయి బస్టాండ్ పేరు సైతం కనిపించకుండా పోయింది. బస్టాండుకు వచ్చిన కొత్త ప్రయాణికులకు బస్టాండ్ పేరు



కనిపించకపోవడంతో ఏ ఊరి బస్టాండు అని గుర్తుపట్టలేకపోతున్నారు. సంబంధిత అధికారులు బస్టాండ్ కు నూతన రంగులు వేయించాలని బస్టాండ్ పేరును రాయించాలని ప్రయాణికులు కోరుతున్నారు..బస్టాండు గోడలకు పగుళ్లు వస్తున్నాయి. వాటిని సైతం మరమ్మత్తులు చేయించి బాగు చేయించాలని ప్రజలు కోరుతున్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో నిజాంసాగర్ ప్రాజెక్టు పేరు గొప్పగా ఉన్నప్పటికీ నిజాంసాగర్ బస్టాండును చూసిన ప్రయాణికులు బస్టాండ్ పరిస్థితి ఇలా ఉంది ఏంటని ఆశ్చర్యపోతున్నారు.

# ఘనంగా బాబూ జగ్జీవన్ రాం జయంతి వేడుకలు

**సూర్య, నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

భారత మాజీ ఉపప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రాం 118వ జయంతి వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కంఠేశ్వర్ కమాన్ వద్ద గల పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించి న జయంతి ఉత్సవాల్లో శాసన సభ్యులు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, అదనపు కలెక్టర్ లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు బాబూ జగ్జీవన్ రాం విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పాత అంబేద్కర్ భవన్ లో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొని బాబు జగ్జీవన్ రాం చేసిన సేవలను కొనియాడారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడు తూ, బాబూ జగ్జీవన్ రాం ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రత్యేకించి యువతరం, విద్యార్థుల్లో స్ఫూర్తిని పెంపొందించాల్సిన అవసరం ఉంద న్నారు. దేశ భవిష్యత్తు కోసం, బడుగు, బలహీన వర్గాల ప్రజలకు జగ్జీవన్ రాం అందించిన సేవలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని అన్నారు. అర్హులైన ఎస్సీ యువత ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునేలా చూడాలని దళిత



సంఘాల ప్రతినిధు లకు సూచించారు. తద్వారా వారు స్వయం ఉపాధి పొందడమే కాకుండా, మరికొందరికి ఉపాధి కల్పించవచ్చని అన్నారు. జిల్లాలో వివిధ కుల సంఘాల వారు, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి జిల్లా యంత్రాంగం అంకిత భావంతో కృషి చేస్తుందని భరోసా కల్పించారు. ఏ సమస్య ఉన్నా, ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా తమ దృష్టికి తేవాలని సూచించారు. దళిత సంఘాలు ఆత్మ గౌరవానికి ప్రతీకగా భావిస్తున్న పాత అంబేద్కర్ భవనం మరమ్మతులకు వారం రోజుల్లోనే రూ. 5 లక్షల నిధులు విడుదల చేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అంతేకాకుండా వచ్చే సంవత్సరం జయ ంతి నాటికి ఈ భవనాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆధునీకరించేలా చర్యలు తీసుకుం టామని అన్నారు. ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేశ్ రెడ్డి, ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్ లు మాట్లాడుతూ, దేశానికి ఎన్నో విధాలుగా సేవలందించిన మహనీయుడు బాబు జగ్జీవన్ రాం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించా రు. సాధారణ కుటుంబంలో జన్మించిన బాబు జగ్జీవన్ రాం బడుగు, బలహీన వర్గాలు రాజ్యాంగ ఫలాలు అందిపుచ్చుకుని అభివృద్ధి పథంలో పయనించాలనే సంకల్పంతో అహరహం శ్రమించారని అన్నారు. జగ్జీవన్ రాం ఏ ఒక్క కులానికో, వర్గానికో చెందిన వ్యక్తి కాదని, సమాజంలో సమానత్వం కోసం పరితపించిన మహనీయుడని కొనియాడారు. జయంతి కార్యక్రమంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారిణి నిర్మల, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ రమేష్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్ర కుమార్, ఏసీపీ రాజా వెంకట్ రెడ్డి, టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, వివిధ శాఖల అధికారులు, ఆయా సంఘాల ప్రతినిధులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# ఇబ్బందులు కలిగిస్తే బ్లాక్ చేసి కేసు పెడతాం..

## - కొనుగోలు కేంద్రల ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

**సూర్య- నవీపేట్:**

కొనుగోలు కేంద్రల నిర్వాహకులను అధికారులు, ట్రాన్స్పోర్ట్ వాల్లు ఇబ్బంది పెడితే తప్పనిసరిగా బ్లాక్ లిస్టులో పెట్టండి. లారీ డ్రైవర్లు ఇబ్బంది పెడితే కేసులు నమోదు చేయండని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలో గల అభంగపట్నం, నవీపేట్ గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ను ఆయన మహిళలతో కలిసి ప్రారంభించారు. అనంతరం నాగేపూర్ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలను కేంద్రాన్ని పరిశీలించి. రామాల యన్ని సందర్శించి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రైతులు 17 శాతం తేమ మించకుండా నాణ్యమైన వరి ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని



అన్నారు. కొనుగోలు కేంద్రల నిర్వాహకులను అధికారులు గాని, ట్రాన్స్పోర్ట్ వారు గాని ఇబ్బందులకు గురి చేస్తే బ్లాక్ లిస్ట్ లో పెడతామని, డ్రైవర్లు కావాలని ఇబ్బందులు కలిగిస్తే కేసులు నమోదు చేయాలని ఎస్ఐ ని ఆదేశించారు. అందరం బాగుండి సంస్థ నడవాలంటే వారి శిక్షించాలి అన్నారు. మీడియా వాళ్లు కూడా లేనివి సృష్టించి రాయవద్దని అన్నారు. మన వ్యవస్థని అందరం ఉండగా ఒకరిద్దరు ఇబ్బందులు పెడితే మొదటిసారి బెదిరించి, రెండవసారి శిక్షించాలి అన్నారు. అలా చేయకపోతే అందరం బాధ పడాల్సి వస్తుందని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకెపి సంఘాల ద్వారా 17శాతం తేమతో ధాన్యాన్ని తరలిస్తారు కాబట్టి రైస్ మిల్లు వారు ఆలస్యం చేయకుండా లోడు ఖాళీ చేసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు డిఆర్డిఓ సాయగౌడ్, మార్కెటింగ్ డిపిఎం సాయిలు, తహసిల్దార్ వెంకటరమణ, ఎస్సై వినయ్ కుమార్, ఏపీఎం భూమేష్ గౌడ్ తో పాటు కాంగ్రెస్ నాయకులు ఐకెపి మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

*(మొదటి పేజీ తరువాయి)*

పార్లమెంటరీ 10 సంవత్సరాలు క్యాబినెట్ మంత్రిగా పనిచేశారన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు రాజీవ్ యువ వికాసం క్రింద యువత అరులైన వారు యూనిట్ల స్థాపనకు ఈనెల 14 లోగా ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవ చ్చని ఆయన తెలిపారు గత నాలుగు నెలల క్రితం ప్రభుత్వం వసతి గృహాల మెనూ 40 శాతం పెంచిందని తద్వారా మంచి భోజనం విద్యార్థుల కు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.ప్రతి ఇన్స్టిట్యూట్ కు ఒక అధికారిని నియమించడం జరిగిందని విద్యార్థులకు అందుతున్న భోజ నం వసతి సౌకర్యాలను పరిశీలించి నివేదికలు సమర్పించడం జరుగుతు దని తెలిపారు.రాష్ట్రంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతు దని జిల్లాలో 60 శాతం పంపిణీ జరిగిందని తెలిపారు.ప్రభుత్వ పథకా లకు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ ఎంపీగా ఉప ప్రధానిగా పనిచేశారని రాజకీయంగా ఉన్నతి వాదయ్యాడని తెలిపారు. అధికారులు ప్రజాప్రతినిధులు ప్రజల సమస్యలు పరిష్కరిం చేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. జిల్లాలో శాఖ గ్రంథాలయాలు పనిచేస్తున్నాయని యువత సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఎస్సీ వర్గీకరణ చేయడం జరిగిందని తెలిపారు. అంతకుముందు పలువురు పలు సంఘాల ప్రతిని ధులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు మాట్లాడారు ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ చందర్ జిల్లా ఎస్సీ సంక్షేమ అధికారిని రజిత ఆర్డీఓ వీణ ఎస్సీ కార్పొరేషన్ ఇడి దయానంద్ జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సురేం దర్ వివిధ కుల సంఘాల నాయకులు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణం చూతము రారండి

*(మొదటి పేజీ తరువాయి)*

విగ్రహాలను ఊరేగింపు చేసి స్వామివారిని ప్రజలకు పరిచయం చేసి నేడు అనగా ఆరవ తేదీన స్వామివారి కళ్యాణాన్ని నిర్వహించి వేదమంత్రోత్సవాల మధ్య వేడుకలు నిర్వహిం చడానికి



గ్రామస్తులు సిద్ధం చేశారు. ఇట్టి కల్యాణ వేదికలను మామిడి తోరణాలు పూలతో అలంకరించిన కళ్యాణ వేదికపై అంగరంగ వైభవంగా కళ్యాణాన్ని నిర్వహించి అనంతరం శ్రీ సీతారాముల వారిని ఊరేగింపు చేయడానికి రథోత్సవాన్ని సిద్ధం చేశారు .ఇట్టి స్వామివారి కల్యాణానికి గ్రామంలోని పిల్లలు పెద్దలు ఆనందోత్సాల మధ్య జరుపుకొని ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొంటారు. ఇట్టి వేడుకలు ప్రతి ఏటా చైత్ర శుద్ధ నవమి రోజున శ్రీరామనవమి పండగ రోజున ఈ కార్యక్రమాలను నిర్వహి స్తారు. ఇట్టి సంబరాలను గ్రామాభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించి కళ్యాణానంతరం అన్న ప్రసాద వితరణ ఏర్పాటు చేసి కన్నుల పండుగ గా ఉత్సవాల నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీ సీతారాముల దీవెనలు పొంది ప్రజలు ఆనంద డోలికల్లో మునిగి తేలుతారు.

# ప్రతి వడ్ల గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

*(మొదటి పేజీ తరువాయి)*

గని సంచులను మరియు లారీల కొరత లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు దళారులకు ధాన్యాన్ని అమ్మి మోసపోకుండా చూసుకొని, కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యాన్ని విక్రయించాలన్నారు. కందకుర్తి లిఫ్ట్ ద్వారా నీలా శివారులోని రైతులకు పంటలకు సాగునీరు అందించినందుకు రైతులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులకు, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా సంక్షేమ పథకాలను అందించడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, సొసైటీ చైర్మన్లు మోహినుద్దీన్, ఇమ్రాన్ బేగ్, కిషన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు ఎమ్మెల్యే ఎంఎల్ రాజు, మండల కాంగ్రెస్ ఇన్చార్జి సుమన్, బోధన్ యూత్ అధ్యక్షులు, మండల యూత్ అధ్యక్షులు కార్తీక్, కిరణ్, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు నాగేష్ రెడ్డి, సాయ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ధనుంజయ్, రాములు, జావిద్, గయాసోద్దీన్,గంగ కృష్ణ,నరసయ్య, రఘు,రామచందర్, గంగాకిషన్, సాయిలు, పోశెట్టి, సురేష్ పాటిల్, పురుకాన్,శ్రీకాంత్, శ్రీనివాస్,అలీముద్దీన్,నితిన్, అనిల్, రాకేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబు జగ్జీవన్ రామ్

## - ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అయిన బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఇట్టి వేడుకలకు మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ బాబు జగ్జీవన్ రామ్ పీడీత వర్గాల కోసం కులరహిత సమాజాన్ని నిర్మించడం కోసం తన త్యాగం వెలకట్టలేనిదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అలాగే బాబు జగ్జీవన్ రామ్ ఇద్దరూ దేశానికి వెన్నెముకగా నిలిచారని వీరు లేని దేశం ఊహించలేమని అన్నారు. దేశ మాజీ ఉప



ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వతంత్రం కోసం సామాజిక సమానత్వం కోసం పోరాడిన ఆదర్శ నేత అని అన్నారు. 1935లో అఖిల భారత అనగారిన వర్గాల కూటమిని ఏర్పాటు చేశారని అన్నారు. 1971లో పాక్ యుద్ధ సమయంలో రక్షణ మంత్రిగా పనిచేశారని అన్నారు. 50 ఏళ్ల పాటు పార్లమెంట్ సభ్యుడిగా రికార్డ్ సృష్టించారని అన్నారు. అలాగే ఇట్టి కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా డిసిసిబి చైర్మన్ కుంటా రమేష్ రెడ్డి హాజరై బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అంబేద్కర్ యూత్ సభ్యులు కూడా విగ్రహానికి పూల మాల వేసి తమ యొక్క ఔన్నత్యాన్ని చాటుకున్నారు. బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పోరాడిన బాబు జగ్జీవన్ రామ్ ఎప్పుడు ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్ మాదిగ, మాదిగ సంఘం సభ్యులు, టిఆర్ఎస్ నేత రేగుళ్ల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రం అందించే ఉచిత బియ్యం కేంద్రానిదే

## -బిజెపి మండల అధ్యక్షుడు క్రాంతి

**సూర్య,లింగంపేట్**

కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న ఉచిత బియ్యాన్ని మేమే ఇస్తున్నామని కాంగ్రెస్ ప్రభుత్వం జనాలను పిచ్చోళ్లను చేస్తున్నారని బిజెపి మండల అధ్యక్షుడు బొల్లారం క్రాంతికుమార్ ఆరోపించారు. ఆయన శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొమ్ము కేంద్రానిదైతే సోకు రాష్ట్రం చేస్తుందని దుయ్యబట్టారు.రేషన్ షాపుల వద్ద బియ్యం మేమే ఇస్తున్నామని పాలాభిషేకలు చేసుకుంటూ గొప్పలు చెప్పుకోవడం సరికాదని అన్నారు.ఉచిత బియ్యం పంపిణీలో కేంద్రం వాట 40 రూపాయలు అయితే రాష్ట్రం వాట 10




రూపాయలు మాత్రమేనని పేర్కొన్నారు.ఇలాంటి దృశ్యప్రచారాలు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి చూపాలని కాంగ్రెస్ ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నామన్నారు. కేంద్రం డబ్బులతోనే వడ్లు కొనుగోలు బస్తాల ఖర్చు, సుతిలితాడు ఇంకా చాలా ఖర్చులు కేంద్రమే భరిస్తుందని అన్నారు.కరోనా సమయం నుంచి ప్రజలకు ఐదు కిలోల రేషన్ ఉచితంగా ఇచ్చింది మోడీ అని గుర్తు చేశారు.ఇప్పుడు దేశంలో ప్రజలందరికి సన్న బియ్యం అందాలని సన్న బియ్యం పథకం ప్రారంభించారని అన్నారు. ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్,అన్నా యోజన ఉచిత బియ్యం పోస్టర్ ను మండల కేంద్రంలోని వివిధ చౌకదర దుకాణాల్లో విడుదల చేశారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి నవీన్ కుమార్,విష్ణు,మండల కిసాన్మోర్చా అధ్యక్షుడు రాజారాం బాలయ్య,మండల ఓబిసి మోర్చా అధ్యక్షుడు ఆంద్యాల ఉదేశ్,మండల కిసాన్ సన్న అధ్యక్షుడు చేపూరి పోశెట్టి,బీజేవైఎం మండల అధ్యక్షుడు రజనీకాంత్,మండల ఉపాధ్యక్షుడు అనిల్ కుమార్,భీమయ్య,సంతోష్,జయరాం, రేషన్ డీలర్ రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామపంచాయతీలో కార్యదర్శులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఆయన దేశం కోసం చేసిన సేవలను,స్వాతంత్ర సమరయోధుడిగా, భారత ఉప ప్రధానమంత్రిగా దేశానికి సేవలందించారని స్మరించుకున్నారు. నిజాంసాగర్ తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సాయిబాబ, సిబ్బందితో కలిసి డాక్టర్ జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ విజయ్ కుమార్, ఐకెపి సర్వేయర్ శ్రీకాంత్, జూనియర్ అసిస్టెంట్ లు శ్రీనివాస్, శ్రీకాంత్, వీఆర్ఏ సాయవ్వ పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ

**సూర్య నిజాంసాగర్**



మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు గారి ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి చెక్కు పంపిణీ చేయడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, ఎండి ఖలిక్, కిష్టా గౌడ్, సిద్దు రెడ్డి, అజయ్, రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## బాన్సువాడ వాసి సౌమ్యకు డాక్టరేట్

**సూర్య - బాన్సువాడ**



కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో బాన్సువాడ వాసి సౌమ్య డాక్టరేట్ సాధించారు. బాన్సువాడ నియోజకవర్గం నర్సుల్లాబాద్ మండల పరిధిలోని బొమ్మన్ దేవుపల్లి గ్రామానికి చెందిన అధ్యాపకులు జంబిగ శంకర్ సతీమణి సౌమ్య అన్నామలై యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకు న్నారు. "బిహేవియర్ అనాలసిస్ ఆఫ్ హ్యూమన్ అండ్ అనిమల్స్ యూజింగ్ డీప్ లర్నింగ్" పై పరిశోధన గ్రంథం అందించగా, ఈమేరకు యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ నుండి అవార్డుజారీ చేశారు. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. బాలసుబ్రమన్యన్, డాక్టర్ వైదేహి పర్యవేక్షణలో గ్రంథం సమర్పించారు. డాక్టరేట్ గ్రహీత సౌమ్య ప్రస్తుతం స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరా బాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.కళాశాల యాజ మాన్యం, సహచర సిబ్బంది, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ ప్రాంత మహిళకు డాక్టరేట్ రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## సామిల్ లో భారీ అగ్ని ప్రమాదం.

**సూర్య -మోపాల్**



నిజామాబాద్ జిల్లా కేంద్రంలో భారీ అగ్ని ప్రమాదం సంబవించింది. పులంగ్ సమీపంలో ఉన్న శంకర్ సామిల్ లో అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. మంటలు వ్యాపించడంతో స్థానికులు అగ్నిమాపక అధికారులకు సమాచారం అందించారు. పోలీసులు సైతం ఘటనా స్థలికి చేరుకున్నారు. అగ్ని మాపాక సిబ్బంది మంటలను నియంత్రించే ప్రయత్నం చేస్తున్నారు.

## ఎల్లమ్మగుట్టలో - ఇరు వర్గాల మధ్య ఘర్షణ

**సూర్య - మోపాల్**



నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మగుట్ట లో ఇరువర్గాల మధ్య ఘర్షణ చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారంగా జై బాపు, జై బీమ్, జై సంవిధన్ లో భాగంగా శనివారం ఉదయం కాంగ్రెస్ నాయకుడు పంచారెడ్డి సూరి పాదయాత్ర నిర్వహించారు. అదే కాలనిలో బొబ్బిలి వేణు అనే వ్యక్తి ఇంటి ఎదుట వ్యాపారం చేస్తుండగా అక్కడ ఇరువురి మధ్య వాగావ్వద జరిగింది, స్థానికులు గొడవను సద్దు మణిగేలా చేశారు. కానీ కొద్ది సేపటి తర్వాత పంచరెడ్డి సూరి, బొబ్బిలి వేణు వర్గాల మధ్య ఘర్షణ జరిగినట్లు తెలిసింది. సమాచారం అందుకున్న నాలుగో టౌన్ ఎసై సంఘటన స్థలానికి చేరుకొని ఇరు వర్గాలను సముదయించారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

### - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి

**సూర్య నిజాంసాగర్**



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడని, స్వాతంత్ర సమరయోధుడని, భారత ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని ఆయన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, గంగి రమేష్, ఆకాష్, సిద్ధూ, మహమ్మద్ ఖాలిక్, కాశయ్య, కృష్ణ, హన్మాండ్లు, రాము,రాజు,రామా గౌడ, నర్సింలు, శివ, డి నారాయణ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కారులో మంటలు తప్పిన పెను ప్రమాదం

**సూర్య కామారెడ్డి క్రైమ్**



కామారెడ్డి జాతీయ రహదారి పై కారులో మంటలు చెలరేగిన ఘటన శనివారం తెల్లవారుజామున కామారెడ్డి జిల్లా క్యాసంపల్లి శివారులో జాతీయ రహదారిపై చోటుచేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం.. భువనగిరి నుంచి బడాపహాడ్ కు ఆరుగురు కుటుంబ సభ్యులు స్కార్పియో వాహనంలో శుక్రవారం రాత్రి బయలుదేరారు. క్యాసంపల్లి శివారులోకి రాగానే కారులో నుంచి పొగలు రావడాన్ని గమనించిన డ్రైవరు కారును పక్కకు నిలిపాడు. పొగలతో పాటు మంటలు కూడా వ్యాపించడంతో కారులో ఉన్నవారు బయటకు వచ్చారు. వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు, ఫైర్ సిబ్బందికి సమాచారమిచ్చారు.దేవునిపల్లి పోలీసులు, ఫైర్ సిబ్బంది అక్కడికి చేరుకుని మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో కారు పూర్తిగా దగ్ధమైంది. డ్రైవరు గమనించకపోతే ఘోర ప్రమాదం సంభవించేదని పోలీసులు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజు తెలిపారు.

## ఘనంగా జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య - బాన్సువాడ**



బాన్సువాడ నియోజ కవర్గం నస్రుల్లాబాద్ మండలం సంగం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. స్వాతంత్ర్య సమరయోధులు, భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి నసురుల్లాబాద్ మాజీ ఎంపీపీ విట్టల్ పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.సామాజిక సమానత్వం, అస్పృశ్యత నిర్మూలన కోసం బాబు జగ్జీవన్ రామ్ చేసిన అవిశ్రాంత పోరాటం ప్రతి భారతీయుడికి స్ఫూర్తినిస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయనను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# కొద్దిపాటి ఒత్తిడి విద్యార్థుల విజయానికి దిక్సూచి

## - జిల్లా మానసిక వైద్యాధికారి డా.రమణ

**సూర్య కామారెడ్డి**

తాడ్వాయి మండల కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల మరియు కళాశాలలో మానసిక ఆరోగ్య పరిరక్షణ కోసం విద్యార్థులకు మానసిక ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపల్ సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా మానసిక వైద్యాధికారి డా. రమణ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ.. మానసికంగా బాగుంటేనే శారీరకంగా ఆరోగ్యంగా వుండవచ్చని, ఎటువంటి వ్యాధినైన జయించవచ్చని అన్నారు. విద్యార్థులు సానుకూల దృక్పథంతో పాఠ్యాంశాలను క్రమక్రమంగా పునఃశ్చరణ చేసుకొని చదువుతూ ముందుకు సాగుతూ ఉంటే ఎటువంటి లక్ష్యాన్ని అయినా అధిగమించవచ్చని తెలిపారు. పరీక్షా కాలంలో విద్యార్థులు ఎటువంటి భయాందోళనలకు




గురికాకుండా సరైన నిద్ర, ఆహారం తీసుకోవాలని వ్యాయామం లాంటివి చేయాలన్నారు. పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విద్యార్థులు ప్రిపరేషన్ కు సరైన స్థలాన్ని ఎంపిక చేసుకొని చదవడంతో పాటు సందేహాలు వస్తే ఉపాధ్యాయులతో చర్చించాలని అన్నారు. పరీక్షల్లో రాణించడమే ధ్యేయంగా తీసుకోవాలి తప్ప ర్యాంకు రావాలని మరొకరితో ఎక్కువ ఒత్తిడి తీసుకొని పోటీ పడవద్దని విద్యార్థులకు సూచించారు. పరీక్షలకు ముందస్తుగా ప్రణాళిక వేసుకొని కఠినమైన సబ్జెక్టులను మొదటగా ప్రిపరేషన్ అయ్యి సరళమైన సబ్జెక్టులను తరువాత చదివే విధంగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఒకవేళ ఏవైనా సమస్యల ద్వారా పరీక్షలకు హాజరు కాలేకపోవడం లేదా పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం జరిగితే మానసికంగా కృంగిపోకుండా మరొక్క అవకాశానికి దారి చూసుకోవాలని సూచించారు. తీవ్ర మానసిక సమస్యలు ఎదురవుతున్న విద్యార్థులు తప్పకుండా దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో సంప్రదించి చికిత్స తీసుకోవాలన్నారు. ఉచిత టోల్ ఫ్రీ నెంబర్ 14416 ను సైతం సంప్రదించి కౌన్సెలింగ్ పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సోషల్ వర్కర్ డా. రాహుల్ కుమార్, పాఠశాల సిబ్బంది శ్యామల, ఉమారాణి, పంచశీల, సంధ్య మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# జై బాపు..జై భీమ్..జై సంవిధాన్ పాదయాత్ర

**సూర్య రెంజల్**

మండలంలో జై బాపు..జై భీమ్.. జై సంవిధాన్ పాదయాత్రను రెండవ రోజు చేపట్టినట్లు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ మోబిన్ ఖాన్ తెలిపారు. శనివారం మండలంలోని వీరన్న గుట్ట, వీరన్న గుట్ట తండా, అంబేద్కర్ నగర్ గ్రామాలలో పాదయాత్రను చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం గత ప్రతి సంవత్సరాల నుండి రాజ్యాంగాన్ని బలహీనపరచాలని చూస్తుందని, ప్రజాస్వామ్యం పై దాడి చేస్తుందని, రాజ్యాంగ పరిరక్షణ కొరకు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకత్వం వహించి గల్లీ



నుంచి ఢిల్లీ వరకు ప్రజలను చైతన్యవంతం చేయడానికి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పాదయాత్ర కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఇంచార్జ్ సుమన్, మ్మాజీ జడ్పీటీసీ నాగభూషన్ రెడ్డి, కాంగ్రెస్ యూత్ డివిజన్ అధ్యక్షులు కార్తీక్, మండల అధ్యక్షులు కిరణ్, కిషన్ సెల జిల్లా ఉపాధ్యక్షుడు ఏంఎల్ రాజు, కిషన్ సెల్ మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, డైరెక్టర్లు కురుమే శ్రీను, అంజయ్య, మండల కాంగ్రెస్ నాయకులు సాయ రెడ్డి, రాములు, జావిదోద్దిన్, సాయిబాబా గౌడ్, ధనుంజయ్, ఓడ్డెక్క మోహన్, లచ్చువార్ నితిన్, సాయిలు,సాయినాథ్, రాకేష్,ఇంద్రారెడ్డి, వినోద్,అనిల్,వెంకట్,గణేష్, ఫుర్కన్, ఉద్దవ్, వినోద్, శ్రీకాంత్, సాయి, నాగయ్య, శంకర్, నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

### తాడిబిలోలి రామాలయ కమిటీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

**సూర్య రెంజల్**



మండలంలోని తాడి బిలోలి రామాలయ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారాన్ని స్థానిక ఎమ్మెల్యే పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి సమక్షంలో ప్రమాణ స్వీకారం చేపట్టారు. శనివారం రామాలయ ఆలయ ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైనటు వంటి కమిటీ చైర్మన్ గోసుల శ్రీనివాస్ బాధ్యతలను స్వీకరించారు. పాలకవర్గ సభ్యులుగా బుక్క గంగాధర్, అశోక్, నరేష్,సాయమ్మ, పూజారి అవధూతరావు లతో పాలకవర్గాన్ని ఎన్నుకోవడంతో దేవాలయ కమిటీ కార్యనిర్వాహణ అధికారి కమల ప్రమాణ స్వీకారాన్ని చేపట్టారు. బాధ్యతలను చేపట్టిన చైర్మన్ మాట్లాడుతూ... ఆలయ అభివృద్ధికి, ఆలయ భూముల పరిరక్షణ కొరకు గ్రామస్తులతో కలిసి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయాల చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు నాగేష్ రెడ్డి, సాయ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ధనుంజయ్, రాములు, జావిద్, నరసయ్య, ఏం ఎల్ రాజు, మైపాల్ రెడ్డి, పోశెట్టి, సురేష్ పాటిల్, శ్రీనివాస్, సద్దాం, రవీందర్ గౌడ్, నితిన్, కార్తీక్, కిరణ్, రాకేష్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### రామేశ్వర్ పల్లి లో ఘనంగా బాబు జగ్జీవన్ రావ్ జయంతి

**సూర్య- బిక్కనూర్**



స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్ జయంతిని పురస్కరించుకొని మండల ంలోని రామేశ్వర్ పల్లి లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ అధ్యక్షుడు చేపూరి అశోక్, పైతరి స్వామి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి చేపూరి రాజు, నాయకులు అనిల్, అఖిలపక్ష నాయకులు,అంబేద్కర్ సంఘ సభ్యులు పాల్గొన్నారు

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే

**సూర్య రెంజల్**



నిరుపేద కుటుంబాలకు ఆర్థికంగా ఆదుకునేందుకై సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందించడం జరుగుతుందని మాజీ మంత్రి బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం రెంజల్ మండలంలోని తాడిబిలోలీ గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైన వాటిని ఎమ్మెల్యే అందజేశారు. నీలా గ్రామానికి చెందిన నలుగురు లబ్ధిదారులకు సీఎం సహాయనిధి మంజూరు కావడంతో లబ్ధిదారులకు చేతుల మీదుగా అందించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని ప్రజలకు అనారోగ్యాలకు కుటుంబాలకు చేదోడుగా ఉండేందుకై ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు మోబిన్ ఖాన్, కాంగ్రెస్ జిల్లా,మండల నాయకులు నాగేష్ రెడ్డి, సాయ రెడ్డి, శ్రీనివాస్ గౌడ్, ధనుంజయ్, రాములు, జావిద్, గయసోద్దీన్,గంగ కృష్ణ,నరసయ్య, ఏం ఎల్ రాజు,కార్తీక్, కిరణ్, రఘు, రామచందర్, మైపాల్ రెడ్డి, పోశెట్టి, సురేష్ పాటిల్, పురుకాన్, శ్రీనివాస్, సద్దాం, రవీందర్ గౌడ్, అలీముద్దీన్,నితిన్, అనిల్, రాకేష్, శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

### నేడు రామాలయంలో అన్నదానం

**సూర్య,లింగంపేట్**



నేడు లింగంపేట్ రామాలయ మందిరంలో ఆర్యవైశ్య సంఘం తరపున అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆర్యవైశ్య సంఘం పట్టణ అద్యక్షుడు చింతల రాజు తెలిపారు. శ్రీరామ నవమిని పురస్కరించుకొని మండల కేంద్రంలోని రామయలంలో మధ్యానం 12:30 నిమిషములకు ఏర్పాటు చేసిన బోజన కార్యక్రమానికి ప్రజలు, భక్తులు హాజరు కావాలన్నారు.

### రాములోరి కళ్యాణానికి ముస్తాబైన కోదండ రామాలయం

**సూర్య, బీర్కూర్**



బీర్కూరు మండలంలోని కోదండ రామాలయం శ్రీరామనవమి ఉత్సవాలు చేసేందుకు రామాలయం ముస్తాబ యిందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఉదయం ఆరు గంటలకు అభిషేకం నిర్వహించి, ఎనిమిది గంటలకు ఉత్సవ విగ్రహాలను గ్రామంలో మహా శోభాయాత్రగా నిర్వహిస్తామని, అనంతరం శ్రీరామ జన్మ ఉత్సవం మరియు రాములోరి కళ్యాణం నిర్వహించి, మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. సాయంత్రం జరిగే పల్లకి సేవలో భజనలు మరియు కీర్తనలతో ఉత్సవాలు నిర్వహిస్తున్నామని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రాములోరి కళ్యాణాన్ని వీక్షించగలరని కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు .

### ఘనంగా సప్తహ

**సూర్య- బాన్సువాడ**



బాన్సువాడ మండలం కోనాపూర్ గ్రామంలోని విఠలేశ్వర ఆలయంలో శనివారం సప్తహ ఘనంగా నిర్వహిం చారు. చైతన్య మహారాజ్ ఆధ్వర్యంలో భజనలు, కీర్తనలు కొనసాగుతున్నాయి. వారం రోజుల పాటు సప్తహ కార్యక్రమం ఉంటుం దని నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా చైతన్య మహారాజును కోనాపూర్ మాజీ సర్పంచ్ వెంకటరమణ దేశ్ముఖ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకటరమణారావు దేశముఖ్, మదేల్లి లక్ష్మన్ మహారాజ్, సాయిరెడ్డి, పున్న సాయిలు, అంజగౌడ్, శ్రీనివాస్ గౌడ్, విట్టల్, దత్తు, లక్ష్మన్, రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఈనెల 10 నుండి మారుతి మందిర బ్రహ్మోత్సవాలు

**సూర్య బోధన్**



ఈనెల 12వ తేదీ శనివారం చైత్ర పౌర్ణమి హనుమాన్ జన్మోత్సవం పురస్కరించుకొని 10 వతేదీ నుండి 12వ తేదీ వరకు మూడు రోజులు బ్రహ్మోత్సవ కార్యక్రమాలు నిర్వహిం చడం జరుగుతుందని, కార్యక్రమాలకు సంబంధించిన కరపత్రాలను బోధన్‌లోని మారుతి మందిరంలో ఆవిష్కరించారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి నాయకం రాములు, దేవాలయ అధ్యక్షుడు గుండెడి శంకర్, దేవాలయ అర్చకులు ప్రవీణ్ మహారాజ్, కార్యవర్గ సభ్యులు బోదు శేఖర్, శంకర్, సుధాకర్, హనుమాన్ భక్తులు పాల్గొన్నారు. హనుమాన్ జన్మోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ తరపున భక్తులకు విజ్ఞప్తి చేశారు.

### ఘనంగా జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలు

**సూర్య బోధన్**



బాబు జగ్గీవన్ రామ్ 118 వ జయంతి సందర్భంగా బోధన్ ఉన్నత అధికారు లు, ప్రముఖులు, ప్రజాప్రతినిధులు శక్కర్ నగర్ చౌరస్తాలోని బాబు జగ్గీవన్ రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి 40 ఏళ్ల పాటు భారత పార్లమెంట్ లో వివిధ మంత్రి పదవులు, ఉప ప్రధానిగా సేవలందించారని గుర్తుచేశారు. గత రెండు రోజులుగా ఎమ్మార్పీఎస్ నేత మందుగుల విద్యాసాగర్ బాబు జగ్గీవన్ రామ్ జయంతి సందర్భంగా చేసిన అలంకరణను ప్రశంసిస్తూ ఆయనను అధికారులు, ప్రజాప్రతినిధులు అభినదించారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, ఏసీపీ శ్రీనివాస్, ప్రజాప్రతినిధులు గీర్దావర్ గంగారెడ్డి, శరత్ రెడ్డి, రవీందర్ యాదవ్, బెంజర్ గంగారాం, నక్క లింగారెడ్డి, గుండెడి రాములు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజాస్వామ్య రక్షణే జై బాపు,జై భీమ్,జై సంవిదాన్ లక్ష్యం

**సూర్య మాక్లూర్**



మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు శనివారం పాదయాత్ర చేసి జెండా ఆవిష్కరణ నిర్వహించారు. జై బాపు జై భీమ్ జై సంవిదాన్ లో భాగంగా ఈ పాదయాత్ర చేపట్టినట్లు డిసీసీ వైస్ చైర్మెన్ చక్రియ నాయక్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,వైస్ చైర్మన్ శేఖర్,సొసైటీ డైరెక్టర్ ప్రసాద్,కాంగ్రెస్ నాయకులు భరత్, విఠల్, రాంబాబు,డీలర్ శ్రీనివాస్, సాయిబాబు, బాబీ, పోశెట్టి,నవీన్,తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాలకు దిక్సూచి బాబు జగ్జీవన్ రావు

## - ఘనంగా 118 వ జయంతి ఉత్సవాలు పాల్గొన్న జిల్లా కలెక్టర్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

మాజీ భారత ఉప ప్రధానమంత్రి బాబు జగ్జీవన్ రామ్ గారీ 118వ జయంతి ఉత్సవాలు కామారెడ్డి జిల్లాలోని మున్సిపల్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లాలో అన్ని దళిత సంఘాలను పిలుస్తూ కలెక్టర్ గారు ఘనంగా జయంతోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కామారెడ్డి జిల్లా శాఖ మరియు MRPS మరియు వివిద దళిత సంఘాలు పాల్గొని విజయవంతం చేశారు. దళితుల సమస్యలపై కలెక్టర్ గారికి విన్నవించడం జరిగినది. బాబు జగ్జీవన్ రావ్ అంటరాని వారికి శ్రేయస్సు కోసం మన జీవితాన్ని అంకితం చేసినారు దళిత చిన్నం బిహారులు ఒక సామాన్య రైతు కుటుంబంలో



1908 ఏప్రిల్ 5వ జన్మించినారు. ఈయన జన్మదినాన్ని భారత దేశమంతట సమతా ధివాసుగా జరుపుకుంటారు. బాబు జగ్జీవన్ గారు భారత ప్రభుత్వములో మొట్టమొదటి కార్మిక శాఖ మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చారు తర్వాత కమ్యూనికేషన్ రైల్వే రవాణా ఆహార వ్యవసాయ రక్షణ శాఖ వంటి కీలక శాఖల బాధ్యతలు కూడా నిర్వహించారు దేశంలో హరిత విప్లవం విజయవంతం చేయడంలో బాబు జగ్జీవన్ గారు కీలక పాత్ర పోషించారు. మరియు బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటాలను ఉత్సవంగా పాల్గొనేవారు సామాజిక సమానత్వం పై అందరిని చైతన్యపరిచేందుకు ఆల్ ఇండియా డిఫెన్స్ క్లాసెస్ లీక్ అఖిల భారతీయ రవిదాస్ మహాసభలకు పునాది వేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా అంబేద్కర్ సంఘము అధ్యక్షులు కొత్తోల్ల గంగారం ప్రధాన కార్యదర్శి రాజు MRPS రాష్ట్ర కార్యదర్శి కంటి పద్మారావు MRPS మహిళ అధ్యక్షురాలు సత్తి గారి లక్ష్మి MRPS రామారెడ్డి మండల అధ్యక్షులు ఇనుగుర్తి రాజనర్సయ్య ఉపాధ్యక్షులు కాస్త్రారీ శైలేష్ MRPS మహిళా అధ్యక్షురాలు బానపురం లావణ్య MSF జిల్లా ఉపాధ్యక్షులు విజయ్, లింగంపేట్ మండల్ MRPS నాయకులు భూపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం రద్దుకు బిజెపి పన్నాగం

## - కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి

**సూర్య వేల్పూర్**

వేల్పూర్ మండల కేంద్రంలోని జై బాపు, జై భీమ్, జై సంవిధాన కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు ఇందులో భాగంగా కాంగ్రెస్ పార్టీ బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాల్కొండ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తూ ప్రజాస్వామ్యంపై దాడి చేస్తూ ప్రజల హక్కులను కాల రాస్తుందని తెలిపారు. ఢిల్లీ నుంచి గల్లీ వరకు రాజ్యాంగ పరిరక్షణ కోసం కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని ఈ పోరాటంలో ప్రజలందరూ కలసిరావాలని




పిలుపునిచ్చారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంట్లో చేసిన అనుచితమైన వక్యాలను వెనక్కి తీసుకోవాలని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను అవమానకరంగా మాట్లాడటం సిగ్గుచేటు అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామ గ్రామాన పర్యటన చేసి బిజెపి ప్రభుత్వానికి దేశం పై ఉన్న కపట ప్రేమను నిరూపణ చేస్తుంది అన్నారు. తొందరలోనే బిజెపి పార్టీకి ప్రజలు బుద్ధి చెప్తారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి సర్కార్ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించడానికి శాసన సభలో చట్టం చేసిందని ఎస్సీ ఉపకులల వర్గీకరణ చేసిందని అన్నారు. ఇట్టి సమావేశానికి డిసిసిబి చైర్మన్ రమేష్ రెడ్డి హాజరై కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను కోర్చుకోలేని బిజెపి పార్టీ వెనుక నుండి గోతులు తవ్వుతుందని అన్నారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గడ్డం నర్సారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు టక్కరి గంగాధర్, గంగావళి రాజేందర్, భూమారెడ్డి, నరేందర్, జాగిరియాల చరణ్, పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### యువతి అదృశ్యం

## కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి మండలంలోని అల్మాజిపూర్ గ్రామానికి చెందిన ఎరుకల మధుమతికి సంవత్సరం క్రితం జంగమయ్యపల్లి గ్రామానికి చెందిన మహేందర్ తో వివాహం జరిగింది వారిద్దరి మధ్య గొడవల కారణంగా గత నాలుగు నెలల నుండి మధుమతి అల్మాజిపూర్ గ్రామం లోనీ తన అమ్మగారి ఇంటి వద్దనే ఉంటుంది. ఈనెల 4 న మధుమతి ఆమె అమ్మ సుగుణ ఆమె తమ్ముడు అందరూ కలిసి తిని రాత్రి 10 గంటలకు పడుకున్నారని డ్యూటీకి వెళ్లిన మధుమతి తండ్రి పోచయ్య అర్ధరాత్రి 12 గంటలకు ఇంటికి వచ్చినప్పుడు మేల్కొని చూడగా మధుమతి ఇంట్లో కనిపించలేదు అని తనకోసం చుట్టుపక్కల తెలిసిన వారి వద్ద వెతకగా ఆమె ఆచూకీ దొరకకపోవడంతో మధుమతి తండ్రి పోచయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపినారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో బాబు జగ్జివన్ రామ్ జయంతి కార్యక్రమం

**సూర్య కామారెడ్డి టౌన్**



శనివారం నాడు ఉదయం 10.30 గం?ల సమయంలో కామారెడ్డి ఎస్పీ యం.రాజేష్ చంద్ర, IPS., ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో కామారెడ్డి అదనపు ఎస్పీ కె .నరసింహారెడ్డి కీ?శే? బాబు జగ్జివన్ రామ్ గారి 118వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఈ దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అయినా కేంద్ర ప్రభుత్వంలో ఎన్నో శాఖలను నిర్వహించి భారత దేశ ప్రజలకు ఎన్నో బృహత్తర కార్యక్రమాలను అందించిన ఘనత ఆయనకే దక్కుతుంది. ఈ కార్యాక్రమంలో ఏఆర్ డిఎస్పీ యాకుబ్ రెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ తిరుపతయ్య, రిజర్వు ఇన్స పెక్టర్లు సంతోష్ కుమార్, నవీన్ కుమార్,కృష్ణ, ఎస్సైలు, రిజర్వు ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

### ఇందు స్మశాన వాటికలను

## సందర్శించిన కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి

**సూర్య కామారెడ్డి టౌన్**



శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణారెడ్డి శనివారం రోజున కామారెడ్డి వైశ్య సంఘం అభ్యర్థన మేరకు 2 హిందూ స్మశాన వాటికలను సందర్శించటం జరిగింది. అక్కడ ఉన్న సమస్యల పై అధికారులకు వెంటనే సమస్యలను పరిష్కరించాలనిఆదేశాలు ఇచ్చారు. అంతేకాకుండా నిధుల కొత్త ఏమి లేదని పనులను పూర్తి చేసి తమకు నివేదికలు అందించాలని ఆయన కోరారు ఈ విషయమై మున్సిపల్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో స్మశాన వాటిక అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు మొగిలిపల్లి భూమేష్ ,కార్యదర్శి కూర శ్రీనివాస్ కోశాధికారి విశ్వనాథుల రాజేందర్,గల్లీ సంఘ PST లు మరియు వైశ్య ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామానికి చెందిన కోర్పోత్ నవీన్ కుటుంబానికి శనివారం పోల్కంపేట్ మత్స్యశాఖ సహకార సంఘ సభ్యులు ఆర్థిక సాయం అందజేశారు. మృతుడు గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘంలో సభ్యుడుగా ఉన్నాడు ఇటీవల గుండెపోటుతో మరణించాడు, పోల్కంపేట్ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం తరపున 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మత్స్య శాఖ సహకార సంఘం మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు చింతకుంట రాజు,కార్యదర్శి మర్రి వెంకటేశం, కోశాధికారి శ్రీనివాస్,సంఘ సభ్యులు బొల్లారం సిద్దయ్య,బండ మహేష్ బాసు మొగులయ్య, తలారి నాగరాజు,తలారి అభిషేక్,పిట్ల వెంకటి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య,బీర్కూర్**



బీర్కూరు మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం లోని జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి 118 వ జయంతిని నిర్వహించారు. సంఘం నాయకుడు బంగారు రవి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడిగా, సంఘ సాంస్కృతిక, పరిపాలనలో భారతదేశానికి విశేష సేవలు అందించిన మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ అని అనగారిన వర్గాల కోసం, ఆశయాల కోసం పోరాడిన వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వీరేశం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రావ్

**సూర్య- బిక్కనూర్**



ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడు, స్వాతంత్ర సమరయోధుడు, దేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగ్జీవన్ రావని మండలంలోని బస్సాపూర్ గ్రామపంచాయతీ కార్యదర్శి దయాకర్ రెడ్డి అన్నారు. శనివారం బాబు జగ్జీవన్ రావు జయంతి సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు సిద్ధిరాములు, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తుడుం జీవన్, నాయకులు బాలా గౌడ్, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పీపుల్స్ పల్స్ సర్వేలో ప్రశాంత్ రెడ్డికి ఐదో స్థానం

**సూర్య వేల్పూర్**



118 నియోజకవర్గాల్లో పీపుల్స్ సర్వేలో భాగంగా ప్రజలతో మమేకమై అభివృద్ధి కార్యక్రమాల్లో గత పది సంవత్సరాలు ముందంజలో ఉన్న శాసనసభ్యులలో బాల్కొండ నియోజకవర్గ ఎమ్మెల్యే వేల్పూర్ వాస్తవ్యులు ప్రశాంత్ రెడ్డికి ఐదవ స్థానం లభించింది. నియోజ కవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి సంబంధిత అధికారులతో అంచనాలు తయారు చేసి ప్రతి గ్రామ గ్రామాన అభివృద్ధి కార్యక్రమాలు చేసిన దృష్ట్యా ప్రశాంత్ రెడ్డికి ఐదో స్థానం లభించినట్లు సర్వేలో వెల్లడైంది. వేల్పూర్ లోని పెద్దవాగు మోతే కప్పల వాగు అతిపెద్ద వంతెన నిర్మాణాలను మూడున్నర నెలల కాలంలోని పూర్తి చేయించిన ఘనత అతనికి దక్కింది. పార్టీకి అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ కు విధేయులుగా ఉండి బాధ్యతాయుతమైన విధులు నిర్వర్తించి తనదైన శైలిలో ముద్ర వేసుకున్నారు. 10 సంవత్సరాల కాలంలో కురిసిన భారీ వర్షాలకు గాను కొట్టుకపోయిన పురాతన వంతెనల స్థానంలో ప్రతి గ్రామంలో కొత్త వంతెన లను నిర్మించడం ఆయనకే దక్కింది. పీపుల్స్ సర్వే లో భాగంగా ప్రజలతో ముచ్చటించిన సర్వే సభ్యులకు ప్రశాంత్ రెడ్డి ప్రజల్లో ఒకడని సమాధానం రావడం చాలా గొప్ప విషయం. అదేవిధంగా నియోజకవర్గానికి ఎమ్మెల్యే కాకుండా అప్పుడు మంత్రివర్యులు కావడంతో జిల్లా అభివృద్ధి కూడా ముందంజలో ఉన్నట్లుగా సర్వేలో వెల్లడైంది. ప్రస్తుత ఎమ్మెల్యే ప్రశాంత్ రెడ్డి ప్రజల్లో ఐదవ స్థానం సంపాదించడం ఎంతో ఆనందదాయక విషయమని బీఆర్ఎస్ శ్రేణులు సంబరపడుతున్నారు.

## ఆదివాసి నాయక్ పోడ్ ఉద్యోగ సంఘాల సమస్యలపై పోరాడుతా

### -ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు తడగారి సాయిలు

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని రేణుక ఎల్లమ్మ మందిరంలో శనివారం జిల్లా నాయక్ పోడ్ ఉద్యోగ సంఘం కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. ఆదివాసి నాయక్ పోడ్ జిల్లా ఉద్యోగ సంఘం అధ్యక్షుడిగా తడగారి సాయిలును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఆదివాసి నాయక్ పోడ్ ఉద్యోగ సంఘ సమస్యలను ప్రభుత్వానికి విన్నవించి సమస్యలపై పోరాటానికి వెనుకడుగు వేయనన్నారు. తనను రెండవసారి అధ్యక్షుడిగా చేసిన కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఉద్యోగ సంఘం ఉపాధ్యక్షులుగా ముత్యాల అశోక్,ప్రధాన కార్యదర్శిగా అన్నారం విట్టల్,కోశాధికారిగా కే బాలయ్య, సంయుక్త కార్యదర్శి గా దయానంద్,ప్రధాన సలహాదారుడుగా రాంగోపాల్,కార్యవర్గ సభ్యులు మేస్త్రి సంజీవులు,పుట్ట వెంకట్,కుర్తి మైపాల్,పెంకటి లింగం,బంజపల్లి అనిల్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద మాజీ ఉప ప్రధాని సంఘసంస్కర్త బాబు జగ్జీవన్ రామ్118వ జయంతి వేడుక మండల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రావ్ అనేక సంస్కరణలు చేసి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేశాడని మరియు గొప్ప సంఘ సంస్కర్త రాజకీయ వేత్త అని కొనియాడారు. ముఖ్యంగా అతను బీహార్లోని వెనుకబడిన వర్గం నుండి వచ్చాడని అతను ఎదుర్కొన్న కులవివక్ష



నా జాతి వాళ్లకు ఉండకూడదని కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశాడు,అలాగే భారత దేశ స్వాతంత్ర పోరాటంలో మరియు స్వాతంత్రం తరువాత రాజ్యాంగ రచన కమిటీలో భాగస్వామ్యైన విషయన్ని కూడా గుర్తు చేశారు.అతి చిన్న వయసులోనే భారతదేశ రాజకీయాలను శాసించి 50సంవత్సరాలు రాజకీయ జీవితం గడిపి అందులో 30 సంవత్సరాలు కేంద్రమంత్రి హోదా నిర్వహించి దేశ ప్రజలకు సేవ చేశాడని అందుకే బాబు జగ్జీవన్ రామ్ జయంతి ,వర్ధంతి ఉత్సవాలను ప్రజలందరూ నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలెపు నరసయ్య, ఏవైఎస్ మండల అధ్యక్షులు సుంకరి విజయ్ కుమార్, మండల ఏవైఎస్ కన్వీనర్ నిమ్మ ప్రసాద్ కార్యదర్శి గుర్రం నరేష్,పాలెపు కిరణ్ , తెడ్డు రాజన్న, శైలెందర్,గణేష్, తిరుమష్ ,యోగేష్ అంబెద్కర్ సంఘ సభ్యులు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ ఆశీర్వాద్ మసాలాలు బ్రాండ్ ప్రచారకర్తగా నాని

**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

ప్రముఖ సంస్థగా గుర్తింపు పొందిన ఐటిసి లిమిటెడ్ యొక్క ఆశీర్వాద్ మసాలాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి తమ బ్రాండ్ అంబాసిడర్గా టాలీవుడ్ నేచురల్ స్టార్ నానిని ఎంచుకున్నట్లు వెల్లడించింది. ఈ మేరకు ఈ బ్రాండ్ తన ప్రాంతీయ ప్రచారంలో భాగంగా "దమ్ముమీదే, స్టార్ మీరే" అంటూ కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటన (టీవీసీ )ను ప్రారంభించింది. ఈ సందర్భంగా ఐటిసి లిమిటెడ్ స్పైసెస్ బిజినెస్ హెడ్ పియూష్ మిశ్రా మాట్లాడుతూ జీవితాతీత ఆకర్షణకు చిరునామాగా నిలిచే నాని, ఆశీర్వాద్ మసాలాల యొక్క ప్రధాన విలువలైన ఆకర్షణీయమైన ,




శక్తివంతమైన , అద్భుతమైన రుచి , పూర్తి స్థాయి దమ్ము ను సంపూర్ణంగా ప్రతిబింబిస్తారన్నారు. తన నటనతో ప్రేక్షకులను నాని ఆకర్షించినట్లే, ఆశీర్వాద్ మసాలాలు ప్రతి వంటకాన్ని శక్తివంతమైన రంగు సాటిలేని రుచితో ఉన్నతీకరిస్తాయన్నారు. ఈ భాగస్వామ్యంతో , బ్రాండ్ ఈ ప్రాంతంలోని వినియోగదారులతో తమ అనుబంధాన్ని మరింతగా పెంచుకోవడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. అదే సమయంలో మసాలాల విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకోనున్నట్లు వెల్లడించారు. తరతరాలుగా తెలుగు వంటకాలు ఆకర్షణీయమైన రుచులు, సుగంధ ద్రవ్యాలు సిగ్నేచర్ 'తెలుగు కారం' తో వృద్ధి చెందాయని, తమ విస్తృత శ్రేణి అధిక-నాణ్యత, ప్రామాణికమైన మసాలాల ద్వారా ఈ పాకశాస్త్ర వారసత్వాన్ని ఆశీర్వాద్ మసాలా గౌరవిస్తుందన్నారు.

## సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన

**సూర్య మోర్తాడ్**

మండలంలోని వద్యాట్ గ్రామంలో శనివారం సీసీ రోడ్డు పనులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముత్యాల రాములు శంకుస్థాపన చేశారు. శంకుస్థాపన కార్యక్రమం



అనంతరం ఆయన మాట్లాడుతూ మహారాజుల కాలనీ నుండి ప్రభుత్వ పాఠశాల వరకు ఈ సీసీ రోడ్డు పనులు పూర్తి చేయనున్నట్లు తెలిపారు. అంతేకాకుండా గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన సిసి రోడ్డు పనులను సైతం పూర్తి చేయనున్నట్లు చెప్పారు. గ్రామస్తులు, గ్రామ పార్టీ నాయకులు సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఎన్ఆర్ఈజీఎస్ నిధుల కింద ఐదు లక్షలు మంజూరైనట్లు తెలిపారు. గతంలో ప్రభుత్వ పాఠశాలకు వెళ్లే సమయంలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. ఇక వర్షాకాలంలో ఈ రోడ్డుపై నడవాలంటేనే కష్టతరంగా ఉండేది అన్నారు. ప్రస్తుతం సిసి రోడ్డు వేయడం వల్ల విద్యార్థులకు, అటువైపు వెళ్లే వ్యవసాయ దారులకు అనువుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గిర్మాజీ గోపి, నవీన్, పెండెం శ్రీనివాస్, యాటం విజయ్, నందం గౌడ్, డాక్టర్ లింబాద్రి, శ్రీకాంత్,తాతగారి రాజేశ్వర్, బి.జి.గంగాధర్, జీ.ఎం.రెడ్డి, డాక్టర్ రాములు, దాప రవి, గ్రామ దేవాదాయ శాఖ అధ్యక్షులు నరసాగౌడ్, నాగం పోషన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య పై కర్రతో దాడి చేసిన భర్త పై కేసు నమోదు

**సూర్య ఎల్లారెడ్డి**

ఎల్లారెడ్డి మండలంలోని సోమార్పేట్ గ్రామానికి చెందిన రామగల్ల లావణ్య కు ఏడు సంవత్సరాల క్రితం రామగల్ల శేఖర్ తో వివాహం జరిగింది గత కొన్ని రోజుల నుండి శేఖర్ మద్యానికి బానిసై ఇంట్లో తనను, తన పిల్లలని పట్టించుకోకుండా లావణ్యను వేధిస్తున్నాడని బాధ భరించలేక లావణ్య శేఖర్ మామ శివానంద్ కు చెప్పి బాధపడగా ఈ నెల 4 న ఎల్లారెడ్డి లోని గాంధీ చౌక్ వద్ద శివానంద్ లావణ్య ఇద్దరు కలిసి అక్కడ ఉన్న శేఖర్ తో మాట్లాడి సర్ది చెబుదామని వెళ్లగా శివానంద్ శేఖర్ ను సముదాయిస్తుండగా వినకుండా లావణ్యను శేఖర్ కట్టెతో కొట్టి తలపై గాయపరిచినాడని లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

## గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల పాదయాత్ర

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ మండలంలోని అచ్చంపేట్ గ్రామంలో,మహమ్మద్ నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో భాగంగా పాదయాత్రలు చేశారు.



ఈ పాదయాత్ర కార్యక్రమంలో భారత రాజ్యాంగాన్ని కాపాడాలంటూ నినాదాలు చేశారు.ఈ పాదయాత్ర కార్యక్రమాల్లో మహమ్మద్ నగర్ మండలం కోమలంచలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గ్రామంలో పాదయాత్ర చేసి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేశారు.ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, ఆకాష్, ఖలిక్, గంగి రమేష్, కృష్ణ గౌడ్, నారాయణ, సిద్దు రెడ్డి, హన్మాండ్లు, గంగారాం, కృష్ణ, తోటరాజు రఫీ,గణేష్, కాశయ్య లతోపాటు కార్యకర్తలు పాల్గొనగా అచ్చంపేట గ్రామంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కృష్ణ, లక్ష్మయ్య సార్, మాజీ సర్పంచ్ బలరాం, బంగ్లా ప్రవీణ్,, అనీస్, రాము రాథోడ్, లతోపాటు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివి

**- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి**

**సూర్య నిజాంసాగర్**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ సేవలు మరువలేనివని మహమ్మద్ నగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి అన్నారు శనివారం మహమ్మద్ నగర్ మండలంలోని కోమలంచ గ్రామంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ దేశ స్వాతంత్రం కోసం స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొన్నాడని, స్వాతంత్ర సమరయోధుడని, భారత ఉప ప్రధానమంత్రిగా సేవలందించారని ఆయన సేవలు మరువలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు సవాయిసింగ్, మాజీ ఎంపీటీసీ నాగభూషణం గౌడ్, గంగి రమేష్, ఆకాష్, సిద్ధూ, మహమ్మద్ ఖలిక్, కాశయ్య, కృష్ణ, హన్మాండ్లు, రాము,రాజు,రామా గౌడ, నర్సింలు, శివ, డి నారాయణ, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డికి అవకాశం ఇవ్వండి

**సూర్య మోర్తాడ్**

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే మంత్రివర్గ విస్తరణలో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రిగా అవకాశం ఇవ్వాలని బాల్కొండ నియోజకవర్గం ఇన్చార్జ్ ముత్యాల సునీల్ కుమార్ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మండల కేంద్రంలోని ప్రజా నిలయంలో శనివారం ప్రత్యేకంగా విలేకరుల




సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధిష్టానానికి బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ తరఫున కోరుకుంటున్నట్లు స్పష్టం చేశారు. జిల్లాకు మంత్రి లేక అభివృద్ధి కార్యక్రమాలతో పాటు పలు ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుందన్నారు. ప్రస్తుతం జిల్లా ఇంచార్జ్ గా ఉన్న జూపల్లి కృష్ణారావు సమర్థవంతంగా తన విధులను నిర్వహిస్తున్నప్పటికీ కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయన్నారు. ఎందుకంటే తన జిల్లాతో పాటు రాష్ట్రమంతా పలు వ్యవహారాలకు సమయం కేటాయించాలి కాబట్టి ఒత్తిడి కూడా అధికమవుతుందన్నారు. అదే జిల్లాకు మంత్రిని కేటాయిస్తే ప్రభుత్వ కార్యక్రమాలు సమర్థవంతంగా చేసుకోపోవచ్చును అన్నారు. సుదర్శన్ రెడ్డికి జిల్లాలో నాయకత్వ పటిమతో పాటు ఏకతాటిపై జిల్లా నాయకులను నడిపించే సత్తా ఉందన్నారు. ఈ విషయమై ఆలోచించి సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇచ్చి జిల్లాను అభివృద్ధి బాటలో సాగదానికి సహకరించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాట్లు సునీల్ కుమార్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి గ్రామస్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేడే పిసిసి అధ్యక్షుడి రాక

**సూర్య,భీమ్గల్**

నేడు శ్రీరామనవమి సందర్భంగా పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ బాల్కొండ నియోజకవర్గంలోని భీమ్గల్ మండలం పిప్రి గ్రామంలోని లొద్ది రామన్న ఆలయాన్నికి రానున్నారు. ఆయన తంద్రి అంకురార్పణ కార్యక్రమానికి మధ్యాహ్నం 12 గంటలకు ఆలయాన్నికి విచ్చేసి పూజా కార్యక్రమాలు నిర్వహించినట్లు బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు.ఈ సందర్భంగా పిసిసి అధ్యక్షుడి హోదాలో తొలిసారిగా వస్తున్న మహేష్ కుమార్ గౌడ్ కి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున ఆహ్వానం పలకాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,బ్లాక్ అధ్యక్షులు,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## కమ్మర్ పల్లి మండల కేంద్రంలో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమం

**సూర్య కమ్మర్ పల్లి**

నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్ పల్లి మండల కేంద్రంలో శనివారం రోజున జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ పాల్గొని



ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పది సంవత్సరాలుగా రాజ్యాంగాన్ని రద్దు చేయాలని చూస్తూ ప్రజాస్వామ్యంపై దాడి చేస్తూ ప్రజల హక్కులను కాల రాస్తుందని తెలిపారు.

## బాన్సువాడ వాసి సౌమ్యకు డాక్టరేట్

**సూర్య - బాన్సువాడ**

కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజనీరింగ్ విభాగంలో బాన్సువాడ వాసి సౌమ్య డాక్టరేట్ సాధించారు. బాన్సువాడ నియోజకవర్గం నస్రుల్లాబాద్ మండల పరిధిలోని బొమ్మన్ దేవుపల్లి గ్రామానికి చెందిన అధ్యాపకులు జంబిగ శంకర్ సతీమణి సౌమ్య అన్నామలై యూనివర్సిటీ నుండి డాక్టరేట్ అందుకు న్నారు. "బిహేవియర్ అనాలసిస్ ఆఫ్ హ్యూమన్ అండ్ అనిమల్స్ యూజింగ్ డీప్ లర్నింగ్" పై పరిశోధన గ్రంథం అందించగా, ఈమేరకు యూనివర్సిటీ డైరెక్టరేట్ ఆఫ్ అకడమిక్ నుండి అవార్డుజారీ చేశారు. యూనివర్సిటీ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం. బాలసుబ్రమన్యన్, డాక్టర్ వైదేహి పర్యవేక్షణలో గ్రంథం సమర్పించారు. డాక్టరేట్ గ్రహీత సౌమ్య ప్రస్తుతం స్టాన్లీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ హైదరాబాదులో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా విధులు నిర్వహిస్తున్నారు.కళాశాల యాజ మాన్యం, సహచర సిబ్బంది, బంధుమిత్రులు శుభాకాంక్షలు తెలిపారు. బాన్సువాడ ప్రాంత మహిళకు డాక్టరేట్ రావడం పట్ల నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# బ్రాహ్మణ సామాజిక అభివృద్ధికి పాటుపడాలి

**- బ్రాహ్మణ సమాజం ఐక్యతగా ఉండాలి..! - తెలంగాణ బ్రాహ్మణ సమాజం రాష్ట్ర చైర్మన్ వెల్లంపల్లి జగన్మోహన్ శర్మ**

**సూర్య కామారెడ్డి ప్రతినిధి**

బ్రాహ్మణులంతా ఐకమత్యంతో సామాజిక అభివృద్ధికి కృషిచే యాలని, తారతమ్యాలు లేకుండా సఖ్యతతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సమాజం ( టీ బి ఎస్ ఎస్) రాష్ట్ర చైర్మన్ వెల్లంపల్లి జగన్మోహన్ శర్మ అన్నారు.కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం మధ్యాహ్నం త్రిశక్తి ఆలయంలో జిల్లా బ్రాహ్మణ సంఘ సమాఖ్య సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వెల్లంపల్లి జగన్మోహన్ శర్మ హాజరైనారు. ఈ సమావేశం లో ఆయన మాట్లాడుతూ త్వరలో బెస్ట్ స్కీమ్స్, వివేకానంద ఓవర్ సీస్ పథకం డబ్బులు రిలీజ్ అవుతాయని తెలిపారు.

**- బ్రాహ్మణ సామాజిక అభివృద్ధికి పాటు పాడాలి**

బ్రాహ్మణులంతా ఐకమత్యంతో ఉండి సామాజిక అభివృద్ధికి కృషిచే యాలని,



తారతమ్యాలు లేకుండా సఖ్యతతో వృత్తి ధర్మాన్ని నిర్వర్తించాలని పేర్కొన్నారు. అనంతరం ఎల్లారెడ్డి బ్రాహ్మణ వికాస పరిషత్ కు చెందిన శ్రీధర్ జోషి, కొండం బొట్ల రాజేశ్వర శర్మ, శంకర్ పంతులు మాట్లాడారు.కమ్యూనిటీ హాల్ లకు చెందిన బిల్లులు సాంక్షన్ అయ్యే విధంగా కృషి చేయాలని రాష్ట్ర బాధ్యులను కోరారు. బ్రాహ్మణుల అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై చర్చించారు.విద్య వైద్యం న్యాయ పురోహిత అర్చక ఇతర వృత్తి లోని తదితర ప్రముఖులకు జిల్లా సంఘం పురస్కారాలను అందజేసారు అనంతరం టిబి ఎస్. ఎస్ చైర్మన్ వెల్లంపల్లి జగన్మోహన్ శర్మ ను బ్రాహ్మణ వికాస పరిషత్ జిల్లా అధ్యక్షుడు కొండముట్ల రాజేశ్వర శర్మ, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్, అండ్ ఎల్లారెడ్డి నియోజకవర్గం బ్రాహ్మణ వికాస పరిషత్ అధ్యక్షుడు శ్రీధర్ జోషి, శంకర్ పంతులు, ముత్యాల లక్ష్మణరావు పంతులు ఆధ్వర్యంలో శాలువాతు సన్మానం చేసి పూల బోకెను అందించారు ఈ కార్యక్రమానికి జిల్లా బ్రాహ్మణ ప్రముఖులు బ్రాహ్మణ సంఘం అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు తదితర విషయాలపై చర్చించారు. విద్యా, వైద్యం, న్యాయ, పురోహిత, అర్చక, తదితర ప్రముఖులకు జిల్లా సంఘం పురస్కారాలను అందజేసి ఘనంగా సన్మానించారు. జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణులు, ముత్యాల లక్ష్మణరావు, ముత్యాల సురేందర్రావు, దేశ్ పాండే భీమ్ రావ్ , రవీంద్ర శర్మ, గోపాలపేట కృష్ణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్ వన్ ఉద్యోగం సంపాదించిన కొండపల్లి గాయత్రి కి ఘనంగా సన్మానం

**సూర్య కామారెడ్డి**



కామారెడ్డి పట్టణానికి చెందిన ఆర్టీసీ కండక్టర్ సామాన్య ఉద్యోగి కూతురు గ్రూప్ వన్ ఉద్యోగం సాధించింది అంటే ఆనందానికి అవధులు లేవు ఈ విషయమై పలువురు కాలనీవాసులు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచ్ నెట్టు వెంకట్రావు 35 వ వార్డుకు చెందిన కుమారి కొండపల్లి గాయత్రి గ్రూప్ వన్ ఉద్యోగానికి ఎంపికైనందుకు దేవునిపల్లి మాజీ సర్పంచ్ వెంకటరావు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలియజేశారు. అంజి కాకుండా ఆర్టీసీ యాజమాన్యం కూడా కుమారి గాయత్రి అంకితభావంతో గ్రూప్ వన్ ఉద్యోగం సాధించడం చాలా గొప్ప విశేషం అని వారు ఈ సందర్భంగా అభినందించారు. దేవనపల్లి వాస్తవ్యులు కూడా తల్లిదండ్రులను అభినందించారు.

## రేపు పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా గ్రామ గ్రామాన పార్టీ జెండా ఆవిష్కరించాలి

**- కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



కామారెడ్డి నియోజకవర్గ స్థాయి కార్యకర్తల సమావేశం కామారెడ్డి పట్టణంలోని రాజారెడ్డి గార్డెన్స్ లో అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ రేపు ఏప్రిల్ 6 పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని గ్రామాలు, వార్డుల్లో పార్టీ జండా ఆవిష్కరణ చేయాలని సూచించారు. అంతే కాకుండా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి నాయకుడు, కార్యకర్త తప్పక పోటీ చేయాలనీ అన్నారు. ప్రతి బీజేపీ కార్యకర్త ఇప్పటి నుండే ప్రజల్లో ఉంటూ పోటీకి సన్నద్ధం కావాలనీ సూచించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కామారెడ్డిలో బీజేపీ అభ్యర్థులు గెలుస్తారనీ, స్థానిక సంస్థల్లో గెలుపే పార్టీ బలాన్ని నిరూపిస్తుందనీ అందుకే ప్రతి ఒక్కరూ పోటీ చేసి గెలిచి ప్రజలకు మరింత పారదర్శకమైన పాలన అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి కుంట లక్ష్మారెడ్డి కామారెడ్డి జిల్లా బిజెపి అధ్యక్షులు నీలం చిన్న రాజులు ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి రాష్ట్ర నాయకులు వీపులు జైన్ మహిళా బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు..

**సూర్య, నాగిరెడ్డిపేట్**



దేశ మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 118వ జయంతి వేడుకలను శనివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తొంట సాయిలు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తొంట సాయిలు మాట్లాడుతూ..బీహార్ లోని వెనుకబడిన వర్గాల నుండి వచ్చిన జగ్జీవన్ రామ్ భారత పార్లమెంటులో 40 ఏండ్లపాటు వివిధ మంత్రి పదవులను నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా దేశానికి ఎనలేని సేవలను అందించారని బలహీన వర్గాల అభివృద్ధి, సంక్షేమానికి తీవ్రమైన కృషి చేశారని ఆయన సేవలను కొనియాడారు. జగ్జీవన్ రామ్ జీవిత ఆశయాలను ఆదర్శంగా తీసుకొని యువత సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు తొంట సాయిలు, ఉపాధ్యక్షుడు దావీద్, ప్రధాన కార్యదర్శి రాజు, ఎమ్మార్పీఎస్ నాయకులు రవి, సాయిలు, దేవసాయం,రవి, అశోక్, సాయిలు, బిక్షపతి, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## వరుస చోరీల నిందితుడి అరెస్ట్

**సూర్య మాక్లూర్**

పలు మండలాల్లో వరుస చోరీలకు పాల్పడిన నిదితుడిని అరెస్ట్ చేసినట్లు నిజామాబాద్ ఏసిపి రాజావెంకట్ రెడ్డి తెలిపారు.శనివారం అసిస్టెంట్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేసుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు.మహారాష్ట్ర లోని నాందేడ్ జిల్లాకు చెందిన నాందేవ్ ఆనందరావు ముండాకార్ అలియాస్ జ్ఞానేశ్వర్ తండ్రి ఆనందరావు ముండాకర్ నాందేడ్ జిల్లా కార్ల గ్రామంలో ఉంటున్నాడు.నిందితుడు జల్సాలకు అలవాటు పడి మాక్లూర్ మండలంలోని మాదాపూర్ గ్రామంలో పరసు దేవానందం అనే వ్యక్తి ఇంట్లో చోరికి పాల్పడ్డాడు.శనివారం మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ మాణిక్ భండారు చెక్క వద్ద పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా నిందితుడు నాందేవ్ అలియాస్ జ్ఞానేశ్వర్ అనుమానాస్పదంగా తిరుగుతుండగా నిదితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా మాదాపూర్ గ్రామంలో పరసు దేవానందం అనే వ్యక్తి ఇంట్లో దొంగతనం చేసినట్లు నిందితుడు ఒప్పుకున్నాడు.నిందితుడి నుండి 65 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నట్లు నిజామాబాద్ ఏసిపి రాజావెంకట్ రెడ్డి తెలిపారు.నిందితుడి అరెస్టులో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుళ్లను రాజేశ్వర్,బాలలింగం,వరప్రసాద్ లను ఏసిపి అభినందించారు.ఈ కార్యక్రమంలో నార్త్ రూరల్ సీఐ శ్రీనివాస్,ఎస్ఐ రాజశేఖర్ పాల్గొన్నారు.




## ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి

**సూర్య,లింగంపేట్**



లింగంపేట్ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. గ్రామంలోని ప్రధాన వీధుల గుండా కాంగ్రెస్ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద ఆయన చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారగౌడ్ మాట్లాడుతు దేశ స్వతంత్రం కోసం పోరాడుతూనే మరోవైపు సామాజిక సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన సామాజిక విప్లవ యోధుడు బాబు జగ్జీవన్ రామ్ అన్నారు. జనాలను విద్యావంతులుగా చేయాలన్నదే ఆయన లక్ష్యమన్నారు.చిన్న వయసులోనే రాజకీయ ప్రస్థానం మొదలుపెట్టి శాసనమండలి సభ్యునిగా ఎన్నికయ్యారన్నారు.ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాద్ గౌడ్, మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు అఫ్రోజ్, ఉపాధ్యక్షుడు సలీం,మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు దూరిశెట్టి అశోక్,రవి,కిరణ్,రాజు స్టాలిన్,ఖదీర్,మాజీ ఎంపిటిసి ఏదుల్,బైరయ్య,ఇర్ఫాన్,మోహన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి చేస్తా

**- జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జి మహమ్మద్ ఖాసిఫ్**

**సూర్య,లింగంపేట్**



జుక్కల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఇన్చార్జిగా లింగంపేట గ్రామానికి చెందిన మహమ్మద్ ఖాసిఫ్ ను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆదేశానుసారం నియమించారు.శనివారం నిజాంసాగర్ మండలం కేంద్రంలోని విశ్రాంతి భవనంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ పార్టీ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో లింగంపేట పట్టణానికి చెందిన రాష్ట్ర కాంగ్రెస్ మైనార్టీ సెల్ యూత్ నాయకుడు మహమ్మద్ ఖాసిఫ్ ను జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నియమించారు.ఈ సందర్భంగా మమ్మద్ ఖాసిఫ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు నియోజకవర్గంలోని గ్రామ గ్రామానికి తీసుకెళ్లి పార్టీ బలోపేతనం కోసం కృషి చేస్తానని అన్నారు.నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి యువజన కాంగ్రెస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొస్తానని పేర్కొన్నారు.ప్రతి కార్యకర్తకు అందుబాటులో ఉంటు కష్టపడి పని చేస్తానన్నారు. తనపై నమ్మకంతో జుక్కల్ నియోజకవర్గం ఇన్చార్జిగా నియమించిన ఎమ్మెల్యేకు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఖాసిఫ్ కు జుక్కల్ నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలు అప్పగించడంతో లింగంపేట్ మండల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేసి ఆయనను అభినందించారు.

## బిల్లు ఆమోదం పై బిజెపి సంబరాలు

**- మోడీ చిత్రపటానికి పాలాభిషేకం**

**సూర్య- నవీపేట్:**



వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు ఆమోదం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ శనివారం భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్ర చౌరస్తాలో భారత్ ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ద్యాగ సరిన్ మాట్లాడుతూ.. వక్ఫ్ బోర్డు చట్ట సవరణ బిల్లు ఆమోదం పొందడం చారిత్రాత్మక నిర్ణయం అని దేశంలో మతాల మధ్య ఐక్యతను చాటడం ముఖ్యమని ఒకే దేశం ఒకే చట్టం ఉండాలన్న ఆలోచనతో ఈ యొక్క నిర్ణయాన్ని తీసుకోవడం జరిగిందని అన్నారు. ప్రతి ఒక్క భారతీయ పౌరుడు స్వాగతించాల్సిన విషయమని తెలిపారు. ముస్లిం వర్గంలో ఉన్నటువంటి పేద, బడుగు, బలహీన వర్గాలకు ఇది మేలు చేసే చట్టమని ఈ చట్టం ద్వారా ఏ వర్గానికి అన్యాయం జరగదని అన్నారు. ఇలాంటి నిర్ణయం తీసుకోవడంలో మోడీ యొక్క ఆలోచనలకు ప్రతి ఒక్కరు ధన్యవాదాలు తెలియజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఆనంద్, రామకృష్ణ, పిల్లి శ్రీకాంత్, శ్రీనివాస్ గౌడ్, గణేష్, రాము, భూషణ్, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రం ప్రారంభం

**సూర్య మాక్లూర్**



మండలంలోని గుత్ప,కల్లెడ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను విండో చైర్మెన్ బుర్రోల్ల అశోక్ ప్రారంభించారు.ఈ సందర్భంగా విండో చైర్మెన్ మాట్లాడుతూ రైతులు దళారులకు అమ్మి మోసపోవద్దని,కొనుగోలు కేంద్రాల్లోని విక్రయించాలని సూచిం చారు. ఈ కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ గుండారం శేఖర్,డైరెక్టర్లు రమేష్, అజ్జు నాయక్,సీఈవో ప్రవీణ్, సిబ్బంది,రైతులు, తదితరులు పాల్గొన్నారు.